# మగమనసు

## కాకాని కమల

సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది.

సూర్యుడు పూర్తిగా పశ్చిమాద్రికి కృంగి పొయ్యాడు

క్రమంగా సంజె చీకట్లు అల్లుకుంటున్నాయి

దీపాలు వెలిగించే వేళ....

దక్షిణ దిశగా చల్లగాలి తిరిగింది.

పసి బిడ్డని గుండెకి హత్తుకున్నట్లు సుష్మ చేతిలో పుస్తకాలు పట్టుకుని రోడ్డు వారగా నడుస్తూ "ట్యూషన్" కి బయలు దేరింది.

ఆమె ఇంటర్ ఫస్ట్ క్లాస్‌లో ప్యాసయి, ఈ సంవత్సరమే బి కామ్. లో జాయిన్ అయ్యింది.

నిజానికి ఆ అమ్మాయికి కామర్సు బాగా "డ్రై" సబ్జెక్టు.

అయినా సరే భయపడకుండా పట్టుదలగా అందులో జాయిన్ అయ్యింది.

ఎమ్. కాం. చేసి ఆ తరువాత ఎమ్. బి ఎ కూడా పూర్తి చేసి అందరూ ఆడవాళ్ళే నిర్వహించే విధంగా ఏదైనా ఒక చిన్న బిజినెస్ "ఫర్మ్" స్థాపించాలని ఆమె ఆశయం.

డా. రవీంద్ర, అనూరాధ దంపతులకి రత్నాల్లా ఇద్దరే పిల్లలు

పెద్ద కొడుకు రమేష్ విశాఖలో మెడిసన్ ఆఖరి సంవత్సరంలో వున్నాడు.

తరువాత సుష్మ.

"ఆడపిల్ల కదా?" అని కూతుర్ని ఏ విషయంలోనూ చిన్న చూపు చూడలేదు.

సుష్మ ఆశయ సాధనలో శాయ శక్తులా ప్రోత్సాహాన్ని అందించాడు తండ్రి.

ఒక్కర్తే కూతురు కావటంలో తల్లికి తండ్రికి ఆ అమ్మాయి అంటే ఎంతో అపురూపం

సుష్మకి కామర్సు బాగా "డ్రై" సబ్జెక్టు కావటంతో కాలేజీలో చేరినప్పట్నుంచి కూతురికి ట్యూషన్ చెప్పించాలని చూస్తున్నాడు రవీంద్ర

అయితే తెల్సివున్న ఇద్దరు ముగ్గురు లెక్చరర్స్ ఇళ్ళు చాలా దూరంగా వుండటంతో సాయంత్రాలు ఆడపిల్లని అంత దూరం ఎలా పంపించటమా అని తర్జన భర్జన పడుతున్నాడు. పైగా వాళ్ళ రూల్సు దృష్ట్యా ట్యూషన్లు చెప్పకూడదట!

కేవలం ట్యూషన్‌లే కాక ఎప్పుడైనా ఇంటికి వచ్చి తెలియనివి అడిగితే చెప్తామని, అంతేగాని ఫీజు తీసుకుని ప్రైవేటుగా చెప్పటం మాత్రం కుదర్దని ఆ లెక్చరర్సు రవీంద్రకి తమ నిస్సహాయతని తెలిపారు.

కాని సుష్మ రోజూ ఓ గంట ట్యూషన్ చెప్పించుకోవాలన్న అభిప్రాయంతో వుంది.

కూతురుకి చదువు చెప్పటానికి ఒక మంచి ట్యూటర్ కోసం గాలిస్తున్నాడు రవీంద్ర.

సరిగ్గా అలాంటి సమయంలో ఆపద్బాంధవుడిలా శ్యాం కుమార్ ఒక రోజు డా. రవీంద్ర ఇల్లు వెతుక్కుంటూ వచ్చాడు


అతను ఎమ్ కామ్ స్థానికంగా వున్న ఒక కమర్షియల్ బ్యాంకులో కొత్తగా అప్పాయింట్‌మెంట్ ఆర్డర్‌లో మొదటి సారిగా ఉద్యోగానికి వచ్చాడు

శ్యాం చిన్నాన్న డా. విశ్వం, రవీంద్ర మంచి ఫ్రెండ్సు. కల్సి చదువుకున్నారు

అందుకే విశ్వం ఉత్తరం రాసి శ్యాంకి ఇచ్చి రవీంద్రని కల్సుకోమని మరీ మరీ చెప్పి పంపించాడు .

"కొత్త ప్రదేశాల్లో కాస్త తెల్సున్న వాళ్ళు ఎవరైనా వుండటం మంచిదికదా?" అన్న అభిప్రాయంతో

శ్యాం కుమార్ వస్తూనే ఒక హొటల్‌లో దిగి బ్యాంకులో జాయినింగ్ రిపోర్టు ఇచ్చి ఆ మర్నాడు



బై లక్ . అదే వీధిలో సందు చివర వున్న ఆకు పచ్చ మేడలో పైన రెండు గదుల చిన్న వాటా ఖాళీగా వుండటం, ఆ ఇంటి వాళ్ళు రవీంద్రకి బాగా తెల్సి వుండటంచేత, శ్యాం కుమార్ ఆ పోర్షన్ ఖాయం చేసుకుని ఆ మర్నాడే హోటల్ గది ఖాళీ చేసి అందులో వచ్చి చేరటం అంతా రెప్పపాటులో యాదృచ్ఛికంగా జరిగిపోయింది.

శ్యాం కుమార్ ఎమ్. కామ్ అని తెలియగానే రవీంద్ర మాటల సందర్భంలో కూతురు గురించి చెప్పినపుడు . అతను ఎంతో సహృదయంగా –

"వేరే ట్యూషన్ ఎందుకు? సుష్మ నాకు చెల్లెలు లాంటిది. మీకు ఏ విధమైన అభ్యంతరం లేకపోతే రోజూ ఈవెనింగ్స్ పంపండి నాకు తోచిన విధంగా ఆ సబ్జెక్ట్సు గురించి ఎక్స్ప్లెయిన్ చేస్తాను." అన్నాడు

శ్యాం కుమార్ వున్నతమైన చదువు, సంస్కారం వున్నవాడు గౌరవనీయమైన ఉద్యోగంలో వున్నాడు. బాహ్యంగా కూడా ఎంతో నమ్రతగా.... మంచి వాడులా వున్నతమైన వ్యక్తిత్వంతో అనిపిస్తాడు.

అందుకే మరో ఆలోచన లేకుండా సుష్మని పిలిచి రోజూ సాయంత్రం కాస్సేపు అతనివద్దకి వెళ్ళి తెలియనివి చెప్పించుకోమని అప్పటి కప్పుడే కూతురికి చెప్పేశాడు.

అప్పట్నుంచి సుష్మ కాలేజినుంచి రాగానే స్నానం చేసి ఫ్రెష్ అయి కాస్సేపు రెస్ట్ తీసుకుని సందు చివర మేడ మీద భాగంలో వుండే అతని ఇంటికి ట్యూషన్‌కి వెళ్ళటం ప్రారంభించింది.



సాయంత్రం డా. రవీంద్ర ఇల్లు వెతుక్కుంటూ వచ్చాడు

కుశల ప్రశ్నలు అయిన తరువాత తనకి వుండ-టానికి ఎక్కడైనా ఒక చిన్న పోర్షన్ వుంటే చెప్పమని కోరాడు

అప్పటికి అతను కూడా బ్యాంకు నుంచి వచ్చే-స్తాడు

ఉదయం పూట ఇద్దరికి కుదరదు.

వచ్చిన కొద్ది రోజుల్లోనే శ్యాం కుమార్ వాళ్ళింట్లో ఒకడిగా కల్సిపొయ్యాడు

ప్రతీ ఆదివారం రవీంద్ర ఇంట్లోనే డిన్నర్ చేసేవాడు కొడుకు దూరంగా వుండటంతో అతనిలో కొడుకుని చూసుకుని తృప్తి పడేది అనూరాధ

దానికి తగినట్లే శ్యాం సుష్మని సిస్టర్ అని పిలిచే-వాడు కాని సుష్మ, గౌరవంగా అతన్ని "మాష్టారూ" అనేది కాలేజీలో చేరిన దగ్గర్నుంచి "నేను ఎమ్ కామ్ చెయ్యగలనా?' అని ఎంతగానో భయపడింది సుష్మ

కాని గత నాల్గు నెల్లనుంచి శ్యాం దగ్గర ట్యూషన్ మొదలయ్యాక ఆమేలో భవిష్యత్తుపై ఆశలు చిగిరించాయి

ఎమ్ కామ్. చెయ్యగలనన్న విశ్వాసం బలపడింది

అతను ఆ వూళ్ళో వున్నంత కాలం అతని దగ్గర ట్యూషన్ మానకూడదని నిర్ణయించుకుంది

శ్యాం కుమార్‌కి మంచి టీచింగ్ పవర్ వుంది. అతను లెక్చరర్ అయితే బాగా షైన్ అయివుండే-వాడన్న వున్నతమైన అభిప్రాయం ఆమెలో బల-పడింది.

సుష్మకి చదువు తప్పించి వేరే యాక్టివిటీస్ లేవు.

సుష్మ రెండు జళ్ళతో సన్నగా కాస్త పొడవుగా అర విరిసిన మల్లె మొగ్గలా నాజూగ్గావుంటుంది.

ఆ అమ్మాయిని చూస్తే "ఇంత సుకుమారంగా వుంది కదా? ఈ పిల్ల ఏం కష్టపడగలదా?" అని-

# మగ మనసు

పిస్తుంది

కాని ఆమెలో పట్టుదల చూస్తే ఎలాంటి వాళ్ళూ ఆశ్చర్యపోక మానరు.

అందుకే తండ్రి తరచూ "సుష్మా! నిన్ను ఫారిన్ పంపిస్తాను తల్లీ! నువ్వు అక్కడే ఎమ్ బి ఎ. పూర్తి చేద్దువు గాని" అంటు వుంటాడు ఆప్యాయంగా

అందరూ లేడీ స్టాఫ్‌తో అప్పుడే తను ఒక చిన్న బిజినెస్ ఫర్మ్ నడుపుతున్నట్టు అవు డవుడూ తియ్యని కలలు వస్తూ వుంటాయి సుష్మకి.

చిన్నగా నవ్వుకుంటూ ఆలోచన్లమధ్య శ్యాం కుమార్ ఇంటి ముందుకి వచ్చేసింది సుష్మ

ఆ రోజు కాలేజిలో స్టూడెంట్సు మీటింగ్ వుండ-టంతో రోజూ కంటె అర గంట ఆలస్యం అయింది.

"మాస్టారు ఏమంటారో ఏమిటో?" అనుకొంటూ హడావుడిగా మేడ మెట్లు ఎక్కి అతని గది ముందుకి వచ్చి హుషారుగా కర్టెన్ తొలగించుకు గదిలోకి అడుగు పెట్టబోయిన సుష్మ గభాల్న ఆగిపోయింది.

లోపల గదుల్లోంచి ఎవరివో గొడవగా మగవాళ్ళ కంఠాలు... నవ్వులు... మాటలు... ఆ మాటల మధ్య "సుష్మ" అంటూ తన పేరు వినిపించటంతో హతాశురాలు అయ్యింది సుష్మ

ముందుకి పడబోతున్న అడుగుని అతి కష్టంతో వెనక్కి తీసుకుని గడప దగ్గరే ఆగిపోయింది. ..

"ఏంటి గురూ! ఇంకా రాలేదు నీ లవ్వరు మాక్కూడా ఆ డాషింగ్ గర్ల్‌ని పరిచయం చేస్తానన్నావు కదా అని ఎంతో ఆశ పడి వచ్చాం"

శ్యాం చిన్నగా నవ్వాడు

"బహుశా రాదేమో . అప్పుడప్పుడూ మానేస్తు వుంటుంది"

"మన విశ్వనాధన్ చెప్పాడు పిల్ల జాంపండు లా వుంటుందిట. కదా?"

మళ్ళీ చిన్నగా నవ్వులు.

"ఏంటి గురూ! మొఖం అలా పెట్టావ్ ఇంకా లైన్లోకి లాగలేదా?" జాలిపడ్డాడు శంకర్రావు

శ్యాం కాలర్ సవరించుకుని వ్యంగ్యంగా నవ్వాడు.

"నేను లాగేదేమిటి? అదే నన్నే లాగుతుంటే?"

"వ్వాట్స్ .. "

"ఎస్. లేకపోతే వయసొచ్చిన పిల్ల తనకిగాతను నాగదికి రావటం ఏమిటి? ఆ రెండుజళ్ళ . షోకులు .. ట్రిమ్ముగ ముస్తాబు – ఇదంతా చదువు మీద శ్రద్ధ అంటే నేను చచ్చినా ఒప్పుకోను. కట్నం లేకుండా, నన్ను పెళ్ళి చేసుకోవాలని చూస్తోంది"

అంతే! గడప అవతల వున్న సుష్మకి తలంత గిర్రున తిరిగినట్టు అయింది

మనసుకి శరాఘాతం తగిలినట్టు బాధతో విలవిల్లాడి పోయింది

ఇంకా లోపల్నుంచి ఏవో మాటలు జోరుగా విని-పిస్తూనే వున్నాయి

కాని అవేమి వినిపించటం లేదా సుష్మకి అప్ప-టికే ఆమె మెదడు స్థంభించిపోయింది గుండె వేగంగా కొట్టుకుంటుంటే భయ భ్రాంత అయి


వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్లమచ్చలకు చికిత్స



తల్లమచ్చలు నయంకాని వెమీ కాదు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము



విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయివుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.


ఈ వైద్యం కోసం మందును ఎవరైనా చేయవచ్చును.
విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి.

***SRI AYURVEDIC PHARMACY*** (ASP .)

**P.O. KATRI SARAI (GAYA)**

**DELUXE**

**MINI PRINTING PRESS**




**PRICE Rs 40-** *( Including Postage )*

*A COLOURFUL DEVICE TO PRINT & PREPARE IN ENGLISH*

- Rubber Stamps
- Visiting Cards
- Letter Pads

*For V. P. Parcel write to:*

**Young India Trading Corporation**

**161/1, Mahatma Gandhi Road, Calcutta-700007**

## ధర్మ పథం

-బులుసు వేంకట రమణయ్య



# అనవసరపు జోక్యం

ఇతరుల విషయంలో జోక్యం కలిగించుకుంటే. దానివల్ల అనర్థమే కలుగుతుంది. మనం మంచిని కోరియే – ఇతరులకు ఉపకారం చేయదలచియే జోక్యం కలుగజేసికోవడం జరిగినా ఎదటి వాళ్లకు మనపై అది కోపాన్ని కలిగిస్తుంది. ఆ కోపంవల్ల మనకు అపకారమూ జరుగుతుంది. మన సంకల్పమూ నిష్ప్రయోజనమౌతుంది. తండ్రి ఆదేశాన్ననుసరించి లంకా రాజ్యాన్ని పాలిస్తున్న కుబేరుడు ఒకనాడు తండ్రిని దర్శించడంకోసం పుష్పక విమానంపై అతి వైభవంతో వచ్చాడు. అప్పుడు. కుబేరుని సవతి తల్లి కైకసి, అతన్ని చూసి, అసూయపడి, అతనికంటె గొప్పగా వుండాలని కుమారుడు రావణుని ప్రోత్సహించింది. బ్రహ్మవరం వల్ల అపార శక్తి సంపన్నుడైన రావణుడు దిగ్విజయం సాగిస్తూ. తన మంత్రుల ప్రోత్సాహం వల్ల కుబేరుని లంకను స్వాధీనం చేసుకోదలచి "లంకను అప్పగించవలెనని, లేకపోతే బలప్రయోగంవల్ల దానిని స్వాధీనం చేసుకోవలసి వస్తుందనీ, కుబేరుడికి రాయబారం పంపాడు. తమ్మునితో కలహం ఎందుకని, కుబేరుడు లంకను వదలివేసి, తన తండ్రి వద్దకు పోయి, తానెక్కడ నివసించవలసినదీ, చెప్పవలసినదని అడిగాడు.కైలాసానికి వెళ్లవలెననీ, మహేశ్వరుని ఆదరం, మైత్రీ లభిస్తుందనీ చెప్పగా, కుబేరు డక్కడకి వెళ్లి శివుని ఆశ్రయానుగ్రహాలను పొంది సుఖంగా అన్నాడు.

రావణుడు లంక నేలుతూ, లోకకంటకుడై, మానవులతో పాటు దేవతలను కూడా హింసిస్తూ వుండగా, కుబేరుడు ఊరక ఉండక, జోక్యం కలుగజేసుకుని, రావణునికి హితాన్ని ఉపదేస్తూ "ఇతరులను హింసించడం ధర్మంకా"దని రాయబారం పంపాడు. సహజక్రూరుడైన రావణుడు, తనకు ఇతరులు ఉపదేశించడమా? – అని కోపించి, ఆ రాయబారిని చంపి, కుబేరుని అలకా నగరం పైకి దాడి వెడతాడు. కుబేరుడు ఓడిపోయి పారిపోయాడు. రావణుడు, విలువైన వాటితో సహా పుష్పక విమానాన్ని తీసుకుని లంకకు. వెళ్లిపోయాడు. అనవసరపు జోక్యంవల్ల కుబేరుడు పుష్పక విమానాన్ని పోగొట్టుకోవలసి వచ్చింది. □

"కెవ్వున" కేక వెయ్యబోయి బలవంతాన గుండెల్లోనే అదుముకుంది.

గదిలోంచి వినిపిస్తున్న వీళ్ల వెకిలి నవ్వులు ..... అసభ్యకరమైన మాటలు గుండెని విష బాణాల్లా గుచ్చుకోసాగాయ్.

తలంత గిర్రున తిరుగుతున్నట్లు, కాళ్ల కింద భూమి జారిపోయి తను పాతాళంలోకి కృంగిపోతున్నట్లు .... అనిపించింది.

కళ్లనుంచి ధారా పాతంగా కన్నీరు జారిపోతుంటే తూలి పడకుండా గోడని ఆసరా చేసుకుని నిలద్రొక్కుకుంది.

".... ........"

".... సిస్టర్ .... అని పిలుస్తు తన గురించి ఫ్రెండ్సుతో ఇంత అసహ్యంగా ప్రచారం చేస్తున్నాడా?

అతడు తనకి పాటాలు చెప్పే గురువుగారు కదా? అని తను ఎంత భక్తితో ఎంతనమ్రతగా వుంటుంది? .....

.... అలాంటి తన గురించి ఇంత అసభ్యంగా ఎలా మాట్లాడగలుగుతున్నాడు? మేకతోలు కప్పుకున్న పులిలా ఇదా అతని నిజస్వరూపం?

ఛీ ...........

పైగా తను ట్యూషన్ పేరుతో అతన్ని వల్లో వెయ్యటానికి వస్తూందా? కట్నం లేకుండా పెళ్లి చేసుకోవాలని చూస్తుందా? ఛీ .....వాట్ రబ్బిష్ టాకింగ్....

ఒక్కసారి వెల్లువలా సుష్మలో ఆవేశం పొంగింది.

మొఖం అంత చెక్కు తీసిన కందగడ్డలా ఎర్రగా అయ్యింది.

అంతే!

తామసంగా ఎడం కాలి హైహిల్ షూ లాగి మరో ఆలోచన లేకుండా దూకుడుగా గదిలోకి అడుగు పెట్టింది.

టేబిల్ చాట్నూ కూర్చుని సిగరెట్లు కాలుస్తున్న ఆ ఆరుగురూ వురమని పిడుగులా మండి పడుతూ తమ వద్దకి వచ్చిన ఆ .... అమ్మాయిని చూసి బిత్తరపొయ్యారు.

సుష్మ చెప్పు పట్టుకున్న చేతిని దూకుడుగా శ్యాం మీదకి చాచి ....

"ఏరా? నేను ట్యూషన్ పేరుతో నిన్ను వలపన్నటానికి నీ గదికి వస్తున్నానా?"

నన్నా సిస్టర్ .... సిస్టర్ అని పిలుస్తావు కదా? నీ చెల్లెలు గురించి ఇలాంటి కారు కూతలు కూస్తావా? ఇదేనా నీ సంస్కారం?

కట్నం లేకుండా నిన్ను పెళ్లి చేసుకోవాలని నా ప్లానా? ....

యూ బ్రూట్ .... నీకు తెలియదెమో. మా నాన్న నీలాంటి పది మందిని కొనగల్నురా? నీ కంటే అందం చదువు, ఐశ్వర్యం, వున్న మా బావతో నాకు ఎంగేజుమెంటు ఏనాడో జరిగింది ....

. ..మీకూ నాలాంటి చెల్లెళ్ళు వుండే వుంటారు. మీకూ నాలాంటి ఆడపిల్లలు పుడతార్రా యూ స్కౌండ్రల్స్ కాస్త వివేకం – సంస్కారం నేర్చుకోండి ...."

తామసంగా చేతిలో చెప్పు నేలమీద కొట్టి కాలికి తగిలించుకుని గిర్రున వెనక్కి తిరిగి పరుగులాంటి నడకతో వీధిలోకి వచ్చేసింది.

అంతవరకూ ఆ బల్లచుట్టూ విలాసంగా కూర్చున్న ఆ ఆరుగురు పురుష పుంగవులు మొగాలు నల్లగా మాడిపొయ్యాయి.

*  *  *

అంతే!

ఆ మర్నాడు ఉదయాన్నే ఆ మేడమీది వాటా ముందు "టులెట్" బోర్డు పెట్టాడు ఆ ఇంటి యజమాని. □